# మనం



## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల,



నారాయణ పేట, వనపర్తి

గురువారం । 2 । ఏప్రిల్ । 2026 పేజీలు: 11







# గ్రామ సభలు పండగలా నిర్వహించాలి

నేటి నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు
కలెక్టర్ ఆదర్శ్ సురభి.

2

## చిన్నదగడ, అమ్మాయిపల్లిలో
# మంత్రి జూపల్లి పర్యటన

- మంత్రి ప్రజలతో ముఖాముఖి....
- అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు.....

ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 1 (మనం బ్యూరో): కొల్లాపూర్ నియోజకవర్గంలోని చిన్నదగడ, అమ్మాయిపల్లి గ్రామాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలు, జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై మంత్రి స్థానిక అధికారులు, ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ప్రజలు తమ గ్రామ సమస్యలను మంత్రికి వివరించారు. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలన్నారు. నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని సూచించారు. సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా ఉండాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా కృషి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించడంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలని మంత్రి జూపల్లి సూచించారు.





# మూసాపేట్ మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన



మన ఇసుక వాహనం
ఆన్ లైన్ ద్వారా ఇసుక బుకింగ్,
సరఫరా చేయాలి

ఏప్రిల్ 1 నుండి మాన్యువల్ కూపన్
లు జారీ చేయరాదు

మూసాపేట మండలం లో
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,చౌక ధర
దుకాణం, తహశీల్దార్
కార్యాలయం తనిఖీ

పోల్కంపల్లిలో ఇసుక రీచ్,పి.
ఏ.సి.ఎస్ ఎరువుల దుకాణం తనిఖీ

2



# మూసాపేట్ మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

**మన ఇసుక వాహనం ఆన్ లైన్ ద్వారా ఇసుక బుకింగ్,సరఫరా చేయాలి**

**ఏప్రిల్ 1 నుండి మాన్యువల్ కూపన్ లు జారీ చేయరాదు**

**మూసాపేట మండలం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,చౌక ధర దుకాణం,తహశీల్దార్ కార్యాలయం తనిఖీ**

**పోల్కౌ పల్లి లో ఇసుక రీచ్,పి. ఏ.సి.ఎస్ ఎరువుల దుకాణం తనిఖీ**

మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): ప్రభుత్వ ఆదేశాల ననుసరించి ఏప్రిల్ 1 నుండి జిల్లాలో ఇసుక బుకింగ్,సరఫరా ను మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్ లో మాత్రమే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మూసాపేట మండలం లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం విస్తృత పర్యటన నిర్వహించి, మండలకేంద్రం లో తహసీల్దార్ కార్యాలయం, చౌకధర దుకాణం, ఇందిరమ్మ ఇళ్లు, అనంతరం పోల్కంపల్లి గ్రామంలో ఇసుక రీచ్, ఎరువుల దుకాణం ను తనిఖీ చేశారు.తొలుత మూసాపేట్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మన ఇసుక విధానం ద్వారా ఇసుక బుకింగ్ ఏ విధంగా నిర్వహిస్తున్నారు పరిశీలించారు .జిల్లాలో ఇసుక బుకింగ్,సరఫరా నూరు శాతం ఆన్లైన్ లో ద్వారానే నిర్వహించనున్నట్లు,మాన్యువల్ గా కూపన్ లు జారీ చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.భూ భారతి దరఖాస్తుల పై సమీక్షించారు.14 దరఖాస్తులు పరిష్కరించవలసి ఉందని తహశీల్దార్ తెలిపారు.నిర్ణీత పెండింగ్ లో నున్న భూ సమస్యల దరఖాస్తులను నిర్ణీత వ్యవధి లో పరిష్కారం చేయాలని ఆదేశించారు .



**అనంతరం మండల కేంద్రంలో ఉన్న చౌకధర దుకాణం నెంబర్**

4 ను సందర్శించారు లబ్ధిదారుల తో మాట్లాడి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నాణ్యత ఎలా ఉంది

అడిగి తెలుసుకున్నారు. బియ్యం నాణ్యత బాగుందని కలెక్టర్ కు తెలిపారు, ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సన్న బియ్యం ఉచితంగా ఏప్రిల్ 30 వరకు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.మండలకేంద్రంలో ఉన్న ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపుల గురించి తెలుసుకున్నారు.

**పోల్కంపల్లిలో ఇసుక రీచ్ ను, ఎరువుల దుకాణం తనిఖీ చేసిన కలెక్టర్**

అనంతరం జిల్లా కలెక్టర్ మండలంలోని పోల్కంపల్లి గ్రామాన్ని సందర్శించి అక్కడ ఉన్న ఇసుక రీచ్ ను సందర్శించారు. రీచ్ నుండి ఇసుక సరఫరా కేటాయింపు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు.

జిల్లాలో ఇసుక కేటాయింపులు ఏప్రిల్ 1 నుంచి పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే నిర్వహించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని, తదనుగుణంగా ఇసుక బుకింగ్ ను ఆన్లైన్లోనే నిర్వహించాలని అధికారులకు అన్నారు.ఈ సందర్భంగా అక్కడున్న స్యాండ్ రీచ్ అధికారి రంగయ్యా తో మాట్లాడుతూ ఇసుక బుకింగ్ ఆన్లైన్ ద్వారానే తీసుకుంటున్నారా, రోజుకు ఎన్ని బుకింగ్స్ వస్తున్నాయి, 10 కిలోమీటర్ల పరిధిలో ఇసుకను





తరలించేందుకు ఎంత పేమెంట్ తీసుకుంటున్నారు, లేబర్ కు ఎంత చెల్లిస్తున్నారు, ఇసుక అక్రమ తవ్వకాలేమైనా జరుగుతున్నాయా అనే విషయాలను తెలుసుకున్నారు.

ఇసుక కేటాయింపులో పారదర్శకత పాటించడంతో పాటు ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు.

తదనంతరం కలెక్టర్ ఖుష్బూ గుప్తా పోల్కంపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని సందర్శించి, అక్కడ ఉన్న పి. ఏ .సి.ఎస్ ఎరువుల దుకాణం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మూసాపేట వ్యవసాయ అధికారి అనిల్ తో మాట్లాడుతూ యూరియా ఆన్లైన్ బుకింగ్ యాప్ గురించి తెలుసుకున్నారు. అలాగే రైతులకు ఎరువులు సమయానికి అందుతున్నాయా, అందుబాటులో ఉన్న నిల్వలు రైతుల అవసరాలకు సరిపోతున్నాయా అనే విషయాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.అనంతరం అక్కడున్న ఎరువుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎరువుల విక్రయం, నిల్వల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలని, రికార్డులను సరిగా నిర్వహించాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ఆర్.డి.ఓ నవీన్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,పౌర సరఫరాల డి.ఎం. రవి నాయక్,గృహ నిర్మాణ పి.డి.ఉపేందర్ రెడ్డి,మైన్స్ ఏ.డి.గోవింద రాజులు,తహశీల్దార్ రాజు తదితరులు ఉన్నారు.



# గ్రామ సభలు పండగలా నిర్వహించాలి...

**-నేటి నుంచి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు...**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

వనపర్తి, ఏప్రిల్ 1( మనం న్యూస్ ): ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుండీ నిర్వహించనున్న గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు.

గ్రామ సభలు, మున్సిపల్ వార్డుల్లో సభలను పండగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు విస్తృతంగా పాల్గొనేలా చూడాలని సూచించారు. గ్రామాల్లో టామ్టామ్ ద్వారా ముందస్తు




సమాచారాన్ని చేరవేయాలని తెలిపారు.

ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండున్నర సంవత్సరాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలను సభల్లో ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, వార్డులు, మున్సిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి, ఖర్చు చేసిన నిధుల వివరాలను వివరించాలని చెప్పారు. కొత్త పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

రైతు భరోసా, రుణ మాఫీ, ధాన్యం సేకరణ, రైతులకు 500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలతో కరదీపికలు తయారు చేసి సభకు వచ్చే ప్రతి ఒక్కరికి అందజేయాలని సూచించారు. లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపించాలని తెలిపారు.

అర్జీలు స్వీకరించేందుకు ప్రత్యేక హెల్ప్డెస్క్ ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవాలని చెప్పారు. గ్రామ సభలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, టెంట్లు, షామియానాలు, మంచినీరు, ముఖ్యమంత్రి సందేశం వీక్షణకు టీవీలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు.

సభలను ఉదయం 10 గంటలకు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించగా, సభ నిర్వహణపై మినిట్-టు-మినిట్ కార్యక్రమాలను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. ఖీమ్యా నాయక్ వివరించారు.

సీపీఓ హరికృష్ణ, పీడీ డీఆర్డీఓ ఉమాదేవి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లు ఆమోదం

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన న్యాయ వాదులు**




మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): న్యాయవాదుల పోరాటం ఫలించింది

అలంపూర్ న్యాయవాదుల సంఘం ప్రారంభం న్యావదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి లీగల్ న్యాయవాదులు చేసినటువంటి పాదయాత్ర పై స్పందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి తో న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును శాసనసభలో ఆమోదించడం జరిగిందని మహబూబ్నగర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్నగర్ న్యాయవాదుల సంఘ భవనంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లును శాసనసభలో అన్ని పక్షాలు ఆమోదించేలా ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలోని అందరు న్యాయవాదుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అలంపూర్ న్యాయవాదుల సంఘం సాహసోపేతమైనటువంటి నిర్ణయం తీసుకొని పాదయాత్రని చేపట్టారని నవంబర్ 9 2025 నుండి మొదలైన పాదయాత్ర ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ మరియు మహబూబ్నగర్ బార్ అసోసియేషన్ ల సంయుక్త సహకారంతో నవంబర్ 14 2025 కు పాదయాత్ర భూత్పూర్ చేరుకుందని అన్నారు భూత్పూర్ లో పాదయాత్రకు హాజరైనటువంటి మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎమ్మెల్ శ్రీనివాస్ రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణలు ఆ సమావేశానికి హాజరై దీక్ష విరమించాలని ముఖ్యమంత్రితో చెప్పి తాము చట్టం వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత గ్రామపంచాయతీ మున్సిపల్ ఎలక్షన్ల కారణంగా ముఖ్యమంత్రిని కలవడం సాధ్యం కాలేదని పేర్కొన్నారు రెండో విడత పాదయాత్ర చేపట్టి అలంపూర్ న్యాయవాదులతో కలిసి భూత్పూర్ నుండి సెక్రటేరియట్ వరకు పాదయాత్ర కొనసాగించడం జరిగిందని అన్నారు. ఫిబ్రవరి 27వ తేదీన పాదయాత్ర సెక్రెటరీ వరకు చేరుకుని ముఖ్యమంత్రి కలిసి వినతి పత్రం అందించడం జరిగింది అన్నారు ఈ నేపథ్యంలో కేబినెట్లో లక్షణం చట్టం బిల్లు ఆమోదించారని ఆ తర్వాత శాసనసభలో మార్చి 30వ తేదీన ఆమోదించడం జరిగిందని అన్నారు బిల్లును ఆమోదించేందుకు చొరవ చూపినటువంటి దేవరకద్ర మహబూబ్నగర్ అచ్చంపేట ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర మంత్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు న్యాయవాదులపై ఎవరైనాఇబ్బందులకు గురిచేసి దాడులను చేసిన వారిపై నాన్బెలబుల్ కేసులు నమోదు అవుతాయని చెప్పారు అదేవిధంగా న్యాయవాదులు ఎవరైనా వారికి రక్షణ కావాలని కోరితే పోలీసులు వారికి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకునే విధంగా చట్టంలో రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. న్యాయవాదులపై దాడులు జరిగినటువంటి కేసులను డీఎస్పీ స్థాయి అధికారి విచారించేలా చట్టం రూపకల్పన జరిగిందని ఆయన అన్నారు. శాసనసభలో ఆమోదం పొందినటువంటి బిల్లు గవర్నర్ ఆపదముద్ర తర్వాత అమల్లోకి వస్తుందని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షుడు వెంకటయ్య,సంయుక్త కార్యదర్శి నాగోజి,మీడియా రిప్రెసెంటేటివ్ తగిలి కృష్ణ, కార్యవర్గ సభ్యుడు రాఘవేందర్, సీనియర్ మహిళ న్యాయవాది ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు





## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

వనపర్తి ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) వనపర్తికి చెందిన పలువురు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మెగా రెడ్డి బుధవారం పరామర్శించారు. మూడవ వార్డుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు యూనస్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. అదే వార్డుకు చెందిన పజీలత్ బేగం ఇటీవల మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి మృతురాలి కుమారుడు సాదిక్ ను పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పారు. అలాగే అదే కాలనీకి చెందిన జమీల్ సాహెబ్ కుమారుడు వలీదు హుస్సేన్ (14) మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆ తర్వాత నాగవరం తండాకు చెందిన మన్యం నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆసుపత్రి మార్చురీలో మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గడ్డి మందు (పారా క్యాట్) నియంత్రణపై అసెంబ్లీ తీర్మానం

**-ప్రజారోగ్య రక్షణలో కీలక అడుగు.**
**-ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. ఆదిత్య రెడ్డి.**

వనపర్తి ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) గడ్డి మందు (పారా క్యాట్) తయారీతోపాటు వినియోగంపై సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి తీర్మానించడం శుభ పరిణామమని ఏఐపిసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైన, సమయోచిత నిర్ణయమని ఆయన అభివర్ణించారు. పారా క్యాట్ వంటి అత్యంత ప్రమాదకర రసాయనం ఆత్మహత్యల కోసం వినియోగించబడుతూ తీవ్రమైన విష ప్రభావాలకు అనేక మరణాలకు కారణం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఊపిరితులపై తీవ్రమైన ప్రభావం చూపి ప్రాణాంతక పరిస్థితులకు దారితీస్తుందని దీనికి సమర్థమైన యాంటీడోస్ అందుబాటులో లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విష ప్రభావ ఘటనలను తగ్గించడం రైతుల్లో అవగాహన పెంచడం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు.



ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైన అడుగు ముందుకు పడడంతో సీఎం రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# లేబర్ కోడ్లు రద్దు చేయాలి

**దేశవ్యాప్త బ్లాక్ డే**
**జిల్లా కేంద్రం లో కార్మిక సంఘాల జేఏసీ నిరసన**



మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): కేంద్ర కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు బుధవారం తెలంగాణ చౌరస్తాలో నల్ల జెండాలు పట్టుకొని కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని ,పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త నిరసనలో భాగంగా తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలిపారు . ఈ సందర్భంగా సిఐటియు ,ఐ ఎన్ టి యు సి, టి యు సి ఐ, బి ఆర్ టి యు సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ ,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాములు యాదవ్, ఎం రామ్మోహన్, టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవదానం, సాంబశివుడు, బి ఆర్ టి యు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బాబుమియా, రాజు తదితరులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్లుగా తెచ్చిందని ఆరోపించారు. ఏప్రిల్ ఒకటి నుండి అమలుపరచాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా బ్లాక్ డేగా కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు.మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకోవడానికి వారి హక్కులను కాలరాయడానికి సంఘం పెట్టుకునే హక్కును, పోరాడే హక్కును, సమ్మె చేసేహక్కునునిర్వీర్యపరుస్తుందన్నారు.కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను తక్షణ ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. విదేశీ బహుళ జాతి కంపెనీలకు స్వదేశీ కార్మికుల శ్రమను కారుచేవుగా అమ్మడానికి లేబర్ కోడ్లు తెచ్చారని, బిజెపి కేంద్ర వ్యవహారశిలిని తీవ్రంగా ఖండిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గం మరో ఉద్యమానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. సంఘటిత అసంఘటి త కార్మికుల తో పాటు ప్రభుత్వ రంగంలోని ఉద్యోగులు కార్మికులు కూడా ఈ లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ రాబోయే కాలంలో మహోద్యమము చేపట్టాలని ,ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, ప్రభుత్వ రంగ సంస్థల దివాలా తీయించే బిజెపి కార్పొరేట్ విధానాలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరిగిన బ్లాక్ డే లో లక్షలాదిమంది కార్మికులు పాల్గొని బిజెపి కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారని నాయకులు తెలిపారు. ఇందులో సిఐటియు నాయకులు కమలి, వరద గాలన్న, చంద్రకాంత్, రాజ్ కుమార్ ,రాజు ముక్తార్ఖాన్ ఐఎన్టియుసి నాయకులు వినయ్ కుమార్, ఖాదర్, హాజీ ,చెన్నయ్య ఆంజనేయులు, టి యు సి ఐ నాయకులు గణేష్, బాలు తదితరులు పాల్గొన్నారు .మోడీ డౌన్ డౌన్ ,కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వం నశించాలి, పాత కార్మిక చట్టాలుపునరుద్ధరించాలి ,పాత కార్మిక చట్టాలు రద్దుచేయాలి, అని పెద్ద పెట్టడం నినాదాలు చేశారు



## బాధ్యతలు స్వీకరించి అధ్యక్షుడి హోదాలో కుర్చీలో కూర్చుంటున్న ఆనందరావు

**పదవీ బాధ్యతలు చేపట్టిన పాలమూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం**

మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): ఇటీవల జరిగిన పాలమూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గం బుధవారం కొలువుదీరారు. సీనియర్ న్యాయవాదుల సమక్షంలో మాజీ అధ్యక్షుడు అనంత రెడ్డి నుంచి నూతన అధ్యక్షుడు ఆనంద్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాలమూరు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది ఆనందరావు తో పాటు ,ప్రధాన కార్యదర్శి డబ్బుల నరసింహ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటయ్య ,సహాయ కార్యదర్శి, సబిత ,ట్రెజరర్ రాజు గౌడ్, లైబ్రరీ ఇన్చార్జి ప్రభావతి ,నూతన కార్యవర్గ సభ్యులు కృష్ణవంశీ, మహేష్ కుమార్, విష్ణు వేద, వంశీకృష్ణ ఎం.మద్వరాజ్ ,శ్రీకర్ శర్మ ,మురళీమో హన్ ,ఝాన్సీ, మమత, జ్యోతి లకు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా హైకోర్టు సీనియర్ న్యాయవాది బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ఆదేశించి మాట్లాడుతూ కార్యవర్గ బృందం మొత్తం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పాలమూరు బార్ అసోసియేషన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయాలని కోరారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష కార్యదర్శిలను కమిటీ కార్యవర్గ బృందానికి పలువురు న్యాయ వాదులు శాలువా లతో సన్మానించారు. పులబొకే లు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జూపల్లి లో గొర్రెల,మేకల సంత వేలం రూ: 5,75,352 లు



చారకొండ,ఏప్రిల్01(మనం న్యూస్): చారకొండ మండలం జూపల్లి గ్రామంలో ప్రతి ఆదివారం నిర్వహించే గొర్రెల మేకల సంతకు బుధవారం జూపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అనూష జగపతి అధ్యక్షతన,ఎంపీ ఓ నారాయణ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు.జూపల్లి గ్రామానికి చెందిన కడారి శీను వేలం పాటలో రూ:5 లక్షల75 వేల352 రూపాయలకు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ - బెంగళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేయాలి

**కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శిని కోరిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ.జితేందర్ రెడ్డి**





మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): హైదరాబాద్ -బెంగుళూరు డిఫెన్స్ కారిదార్ ను ఏర్పాటు చేయాలని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ.జితేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవి తో పాటు కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్తో ఆయన కార్యాలయంలో సమావేశమయ్యారు. దేశ రక్షణ రంగ ప్రగతికి దోహదపడేలా హైదరాబాద్ - బెంగుళూరు మధ్య డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రధాని మోదీకి, రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్కు సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయడం జరిగింది.ఆ నేపథ్యంలో ఈ కారిడార్ రక్షణ రంగంలో ఆత్మనిర్భర భారత్ (స్వదేశీ తయారీ) లక్ష్యాన్ని సాధించడం తో సహా భారీ పెట్టుబడులను ఆకర్షిస్తుందని, ఈ కారిడార్ హైదరాబాద్లోని డిఫెన్స్ హబ్లను మరియు బెంగళూరులోని ఏరోస్పేస్ యూనిట్లను కలుపుతూ, ఒక సమగ్ర పారిశ్రామిక జోన్గా అభివృద్ధి చెందుతుందని వారు రక్షణ శాఖ కార్యదర్శికి వివరించారు. ఈ అంశాలను దృష్టిలో వుంచుకొని బెంగళూరు-హైదరాబాద్ డిఫెన్స్ ఏరో స్పేస్ కారిడార్ ను ఏర్పాటు చేసే అంశాన్ని పరశీలించాలని కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ను జితేందర్ రెడ్డి, మల్లు రవి లు కోరారు.

అదే విధంగా మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో రక్షణ పరిశోధన సంస్థ(డీఆర్డీఎల్) సంస్థ నిర్మించ తలపెట్టిన బ్రహ్మోస్ వంటి పలు క్షిపణులను తయారీ చేసే 'ఇంటిగ్రేటెడ్ వెపన్ సిస్టమ్ కాంప్లెక్స్' కు అవసరమైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేటాయించిన నేపథ్యంలో వీలైనంత త్వరగా పనులు ప్రారంభించి కాంప్లెక్స్ ను పూర్తి చేయాలని ఈ సందర్భంగా రాజేశ్ కుమార్ సింగ్ను ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వీరితో పాటు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ కూడా ఉన్నారు.



# గాలికుంటు నివారణ టీకాతో పాడి పశువులను రక్షించుకోవచ్చు

**పాడిపశువులకు విస్తృతంగా టీకాలు**

**- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్**


ఉప్పునుంతల, ఏప్రిల్ 1: పాడి పశువులను ప్రాణాంతక గాలికుంటు వ్యాధి నుంచి రక్షించేందుకు టీకాలే శరణ్యమని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జ్ఞానేశ్వర్ అన్నారు బుధవారం మండలంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పాడి పశువుల గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల పదవ తేదీ నుండి ఈ నెల 9వ తేదీ వరకు పాడి పశువులకు టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు పాడి పశువులను సంరక్షించుకునే చర్యల్లో భాగంగా మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామంలో పశువుల టీకాలను ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. బి. జ్ఞానశేఖర్ స్వయంగా సందర్శించి, టీకాల ప్రక్రియను పరిశీలించారు ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. గాలికుంటు వ్యాధి తీవ్రమైనదని పశువుల ప్రాణాలకు ముప్పు కలిగించడమే కాకుండా, పాలు ఉత్పత్తి తగ్గడం, పశువుల పనితీరు తగ్గిపోవడం, అలాగే ఆర్థికంగా రైతులకు భారమవుతుందని వివరించారు.అలాగే, ఈ వ్యాధి సోకిన పశువుల పాలు తాగిన లేగదూడలు మరణించే ప్రమాదం ఉన్నందున రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి సంవత్సరం ఆరు నెలల వ్యవధిలో రెండు సార్లు టీకాలు వేయించడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. టీకా వేయించిన వివరాలను భారత్ పశుదాన్ యాప్లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రమేష్ రెడ్డి, ఉప సర్పంచ్ శంకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా. జి. ప్రవీణ్, సిబ్బంది శ్రీను, హబీబ్, గోపాలమిత్రలు శ్రీను, అంజయ్యతో పాటు గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ టీకాల శిబిరం ద్వారా పశుసంపదను కాపాడడంతో పాటు రైతుల ఆర్థికస్థితిమెరుగుపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## సుధాకర రెడ్డి ఆత్మకు శాంతి కలగాలి

**-మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

పెద్దమందడి ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయవేత్త ఆత్మకూర్ సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రార్థించారు. మార్చి 22న వయోభారంతో మృతి చెందిన సుధాకర్ రెడ్డి రాజకీయాల్లో నమ్మిన సిద్ధాంతం కోసం పార్టీలో ఉంటూ ప్రజల కోసం పరితపించే వారిని కొనియాడారు. బుధవారం సుధాకర్ రెడ్డి



నివాసంలో నిర్వహించిన ఏకాదశదినకర్మలో నిరంజన్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సుధాకర్ రెడ్డి కుమారుడు పురుషోత్తం రెడ్డిని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వేణు యాదవ్, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, నాయకులు కుమార్ యాదవ్, కృపానంద్ గౌడ్, సింగిరెడ్డి కురుమూర్తి, సేనాపతి, నాగేంద్రం యాదవ్, గజ్జె రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులకు కలెక్టర్ కఠిన ఆదేశాలు

**రేట్ చార్టులు తప్పనిసరి... నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు.**

వనపర్తి, ఏప్రిల్ 1 (మనం న్యూస్ ): జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్లు, స్కానింగ్ కేంద్రాలు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-2010 నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ముఖ్యంగా ప్రతి ఆసుపత్రిలో రేట్ చార్టులు స్పష్టంగా ప్రదర్శించాలని ఆయన సూచించారు.

బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రైవేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పలువురు దరఖాస్తులను సమీక్షించారు. మొత్తం 3 ఆసుపత్రులు, 3 క్లినిక్లు, 1 డయాగ్నస్టిక్ సెంటర్, 4 స్కానింగ్ కేంద్రాలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించారు.

కొత్తగా ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్న కిరణ్ గ్యాస్ట్రో లివర్ ఎండోస్కోపీ సెంటర్, డాక్టర్ మనీషా రెడ్డి పాలీ క్లినిక్, గాయత్రి డెంటల్ క్లినిక్లకు కమిటీ ఆమోదం తెలిపింది. అదేవిధంగా రవీంద్రబాబు హాస్పిటల్, హైందవ్ న్యూరో హాస్పిటల్, ఆర్య హాస్పిటల్ల స్థాపనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒక డయాగ్నస్టిక్ సెంటర్తో పాటు నాలుగు స్కానింగ్ కేంద్రాలకు (రెండు కొత్తవి, రెండు పునరుద్ధరణలు) కూడా అనుమతులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించాలని, సమయానికి రీన్యువల్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.





ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఆసుపత్రి, క్లినిక్లో రేట్ చార్టులు తప్పనిసరిగా ఉంచాలని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు ఎక్కడైనా గమనించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాయినాథ్ రెడ్డి, డీఎస్పీ బాలాజీ నాయక్, డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీనివాసులు, డాక్టర్ బాబు, ఆర్టీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు కల్వకుర్తిలో పశువుల సంత వేలం

**– పురపాలక సంఘం కమిషనర్ – షేక్ మహమ్మద్**

కల్వకుర్తి రూరల్ , ఏప్రిల్ 01 (మనం న్యూస్) : కల్వకుర్తి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నేడు (గురువారం) పశువుల సంత వేలం నిర్వహించనున్నట్లు పురపాలక సంఘం కమిషనర్ షేక్ మహమ్మద్ తెలిపారు.ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.నేడు మధ్యాహ్నం 2.00 గంటలకు కల్వకుర్తి పురపాలక సంఘం కార్యాలయంలో పశువుల సంత వేలం పాట జరగనుంది. వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 10 లక్షల డిపాజిట్ మొత్తాన్ని నేడు మధ్యాహ్నం 1.00 గంటలలోపు పురపాలక సంఘం కార్యాలయంలో చెల్లించాల్సి ఉంటుంది.వేలంలో పాల్గొనే ఆసక్తి గల వారు ఇతర నియమాలు, నిబంధనల గురించి తెలుసుకోవడానికి పురపాలక సంఘం కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కమిషనర్ సూచించారు.ఈ వేలానికి సంబంధించి పూర్తి వివరాలు కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు.



# సిరసనగండ్లలో ధోపోత్సవం గజసేవ

**– శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం**

చారకొండ,ఏప్రిల్ 01(మనం న్యూస్): చారకొండ మండలం సిరసనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి సమయంలో సీతారాముల వారి గజసేవ, దీపోత్సవం ప్రధాన అర్చకులు లక్ష్మణ్ శర్మ ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఊరేగింపుగా శివాలయం దగ్గరకి తీసుకెళ్లి,వేద బ్రాహ్మణుల మంత్రాలతో పూజలు నిర్వహించారు.దోపోత్సవం చూడటానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.బుధవారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామిలవారికి యథావిధిగా చక్రతీర్థం పూజలు నిర్వహించి,గుట్ట క్రింద దుకాణాల వీధుల నుండి స్వాముల వారిని డప్పు వాయిద్యాలతో ఊరేగిస్తూ దర్శనమించారు. దేవాలయంలో

పూజలు నిర్వహించుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**– సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు**

కల్వకుర్తి రూరల్,ఏప్రిల్ 01(మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా లేబర్ అడ్డా వద్ద బుధవారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం అమలు వైపు అడుగులు వేస్తోందని విమర్శించారు.లేబర్ కోడులు అమల్లోకి వస్తే కార్మికుల హక్కులకు భంగం కలిగే అవకాశం ఉందని, పని గంటలు పెరగడం, సమ్మె చేసే హక్కు కోల్పోవడం, చిన్న కారణాలతో యూనియన్లను రద్దు చేసే పరిస్థితులు ఏర్పడతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కోడులు పెద్ద కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్నాయని ఆరోపించారు.కేరళలో సిపిఎం ప్రభుత్వం లేబర్ కోడులను అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే విధంగా స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక ఉద్యమాలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ... కార్మికుల కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డు నిధులు పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. హెల్త్ చెకప్ పేరుతో కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ నిధులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి యాదయ్య, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, వెంకటేష్, రామస్వామి, రాజు, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మహేష్ గౌడ్, జంగయ్య, భాస్కర్, హమీద్, ప్రవీణ్, గ్రానైట్స్ అండ్ టైల్స్ హమాలి యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీశైలం, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.



# చిల్డ్రన్ హోంలో లీగల్ అవగాహన క్యాంపు

**=బాలలు హక్కులు, అవగాహన తెలుసుకోవాలి**




మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ మరియు చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటవ తేదీన జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, మహబూబ్ నగర్ కార్యదర్శి డి ఇందిరా సన్నిధి చిల్డ్రన్ హోమ్, ఏనుగొండను సందర్శించి లీగల్ అవగాహన క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న పిల్లల పరిస్థితులు, వసతులు పరిశీలించారు . పిల్లలకు వారి హక్కులు, బాలల సంరక్షణ చట్టాలు, మరియు విద్యా హక్కుల గురించి అవగాహన కల్పించారు.

అధికారులు పిల్లలతో సాన్నిహిత్యంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అవసరమైన సహాయం అందించేందుకు భరోసా ఇచ్చారు. పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిర్వాహకులకు సూచనలు చేశారు. తదనంతరం శాంతివన్ సందర్శించి , అక్కడి పరిస్థితులను పరిశీలించి, వారికి లీగల్ సర్వీసెస్ ద్వారా లభించే సేవల గురించి వివరించారు.





## రైల్వే అధికారి ఐఓడబ్ల్యూకి సమస్యలు పరిష్కారం చేయాలని కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ వినతి

**రైల్వే స్టేషన్లో పరిసర ప్రాంతాలను పరిశీలన**

మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోనెలకొన్న పలు సమస్యలు పరిష్కారం చేయాలని కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ ఐల్ఓ మురళీధర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్లో బౌండరీ కాంపౌండ్ వాల్ పబ్లిక్ టాయిలెట్స్ మరియు రైల్వే క్వార్టర్స్ డివిజన్ ప్రాంతంలో ఉన్న డ్రైనేజీ నిర్మాణంకార్పొరేటర్ పరిశీలించారు. సమస్యలు పాముల బెడద చెట్లు పొదలు తొలగింపు తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగింది. సంబంధిత అధికారులతో ప్రత్యక్షంగా సమస్యలపై పరివేక్షించడం జరిగింది.రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించి పలు రకాల సమస్యలు పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారని వివరించారు.ఇట్టి కార్యక్రమంలో రైల్వే సూపరింటెండెంట్ ప్రశాంత్, స్థానిక కాలనీ నాయకులు చక్రధర్ గుప్తా, గోపాల్ రెడ్డి,శ్రీధర్, రామ కృష్ణ,రోహిత్ రెడ్డి , ముకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 01(మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి పట్టణ అధ్యక్షునిగా చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి గతంలో చేసిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధిస్థానం బుధవారం చిమ్ముల శ్రీకాంత్ రెడ్డిను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకం చేసింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా తన నియామకానికి సహకరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ,లతో పాటు జిల్లా నాయకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బాబు జగ్జీవన్రామ్, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా దళిత కుల సంఘాల నాయకులతో సమావేశం**



మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): బాబు జగ్జీవన్రామ్ , డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణకు సంబంధించి దళిత సంఘాలు, వివిధ కుల సంఘాల నాయకులతో బుధవారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సన్నాహక సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఈ సమావేశంలో పాల్గొని, ఈ మహానుభావుల జయంతి వేడుకలను ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమాలను సమగ్రంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు నాయకుల నుండి సూచనలు, సలహాలను కోరారు.

బాబు జగ్జీవన్రామ్ జయంతి ఏప్రిల్ 5న, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14న నిర్వహించనున్న నేపథ్యంలో, వివిధ దళిత, కుల సంఘాల నాయకులను ఆహ్వానించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొంతమంది నాయకులు జిల్లా స్థాయిలో 'ఉత్సవ కమిటీ' ఏర్పాటు చేయాలని కోరగా, కలెక్టర్ ఈ అంశాన్ని పరిశీలించి, ఇలాంటి కమిటీలు ఏర్పాటు చేసిన ఇతర జిల్లాల కలెక్టర్లతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

సమావేశంలో కుల సంఘాల నాయకులు వారి సలహాలు సూచనలు ఇస్తూ, ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఎండ నుండి, వాన నుండి కాపాడేందుకు గొడుగు ఆకారపు షెడ్ నిర్మించాలని, విగ్రహానికి పూలమాలలు వేసేందుకు సౌకర్యవంతమైన మెట్లు ఏర్పాటు చేయాలని నాయకులు సూచించారు. గతంలో కొన్ని సందర్భాల్లో జయంతి వేడుకలకు అధికారులు హాజరుకాలేదని ప్రస్తావిస్తూ, అన్ని సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. అదనంగా, అంటరానితన నిర్మూలనకు సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు జిల్లా పరిధిలోని ఒక గ్రామం లేదా కాలనీలో 'సహపంక్తి భోజనం' నిర్వహించాలని ప్రతిపాదించారు.ఈ సూచనలపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, అన్నింటినీ పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. జయంతి వేడుకలను విజయవంతం చేయడంలో దళిత, కుల సంఘాల నాయకులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

తదుపరి జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీత మాట్లాడుతూ, జయంతి వేడుకలను ప్రోటోకాల్ ప్రకారం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మేయర్, కార్పొరేటర్లు, దళిత మరియు కుల సంఘాల నాయకులను ఆహ్వానిస్తామని చెప్పారు. బాబు జగ్జీవన్రామ్, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలర్పణ కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం అంబేద్కర్ కళాభవన్లో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

ఇరు జయంతి వేడుకల కోసం ప్రభుత్వం నుండి రూ. 1 లక్ష చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. విగ్రహాల వద్ద శుభ్రత, అలంకరణ, అవసరమైన మరమ్మతు పనులను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, దళిత సంఘాలు, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కార్యకర్త కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆర్థిక సహాయం...

కల్వకుర్తి ఏప్రిల్01(మనం న్యూస్): కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 9 వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త రగడంపల్లి శ్రీనివాస్ ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించాడు.బుధవారం కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రగడంపల్లి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రగడంపల్లి శ్రీనివాస్ కుటుంబానికి 50,000/- వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రగడంపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీకు చేసిన సేవలు ఎనలేనివని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ తరఫున రగడంపల్లి శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు చిత్తారి ఎల్లమ్మ శ్రీనివాసులు, కోడెల లలిత గణేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,మాజీ ఎంపిటీసి రాంపర్వతాలు,మాజీ వార్డు సభ్యుడు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇంజమూరి కరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రేవల్లి-నాగపూర్ బిగ్ బావి రోడ్ పనులు నాణ్యతపై ప్రజల్లో అనుమానాల మబ్బులు

**రేవల్లి-నాగపూర్ బిగ్ బావి రోడ్డుపై పనులు నాణ్యతపై ప్రజల్లో సందేహాలు**

రేవల్లి ఏప్రిల్ 1-04-2026 మనం న్యూస్ : రేవల్లి నుంచి నాగపూర్ బిగ్ బావి వరకు సుమారు 1.300 కిలోమీటర్ల మేర 7 మీటర్ల వెడల్పుతో డబుల్ రోడ్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ప్రాంతీయ రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం, గ్రామాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ రహదారి నిర్మాణం చేపట్టారు.అయితే, పనులు జరుగుతున్న తీరు మరియు నాణ్యతపై స్థానికుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని చోట్ల పనుల వేగం ఆశించిన స్థాయిలో లేదని, మరికొన్ని ప్రాంతాల్లో నిర్మాణ ప్రమాణాలు పాటిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు. భవిష్యత్తులో రహదారి దీర్ఘకాలం మన్నేలా నాణ్యమైన పనులు జరగాలని వారు కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, పనులు వేగంగా మరియు నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులు కట్టుదిట్టంగా పర్యవేక్షణ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రహదారి పూర్తి అయితే రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రాంతీయ అభివృద్ధికి దోహదం అవుతుందని వారు భావిస్తున్నారు.





# దళితుల దైవం ఎల్లమ్మ.. దగాపడనీయం ఈ గడ్డనమ్మ

**నవజాత శిశువుల వైద్యనిపుణులు డా.అంకురి నాగార్జున.**
**ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజు మాదిగ.**
**ఊరుకొండ ఎస్సై ని సస్పెండ్ చేయాలి.**
**అకారణంగా దళిత యువకుల పైన కేసులు స్థానిక ఎస్సై కృష్ణదేవ.**



ఊరుకొండ ఏప్రిల్ 1 (మనా న్యూస్): ఊరుకొండ మండల పరిధిలోని బుధవారం మాదారం గ్రామపంచాయతీలో దళితుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి భూమి అక్ర మార్కులకు అడ్డగా మారిందని,తాతల కాలం నుండి దళిత బిడ్డలు ఆరాధించే రేణుక ఎల్లమ్మ భూమిని నకిలీ డాక్యుమెంట్ సృష్టించి సరిహద్దుల్లేని, సాక్షాలు లేని చిత్ర విచిత్రంగా వ్యక్తుల పేర్లపై మార్చి అధికార దాహంతో రాజకీయ అండతో, దేవాలయాలకు సైతం కులరంగు నలుముతూ కబ్జాదారుల కాళ్ళ కింద నలిగిపోతున్న రేణుక ఎల్లమ్మ దేవాలయం కాపాడుకుందాం అని,దేవాలయం భూమి ఒక సామాజిక అస్తిత్వం.కొన్ని తరాల నమ్మకం.కానీ నేడు ఆ తల్లి అడుగు పెట్టిన నేలపై అక్రమార్కుల కన్ను పడింది.భక్తి ముసుగులోనో,అధికార బలంతోనో,సామాన్యుల గుడి భూమిని మింగేయాలని చూడటం అత్యంత హేయమైన చర్య అని నవజాత శిశువుల వైద్యనిపులు డా అంకురి నాగార్జున తీవ్రస్థాయిలో దుమ్మెత్తి పోశారు.దళితుల దేవాలయ భూమిని కబ్జా చేయడం అంటే స్థలాన్ని ఆక్రమించడం కాదు,ఒక వర్గం యొక్క ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటమే సమాజంలో అణగారిన వర్గాలకు దైవమే ఎక్కువ కొండంత అండని కొనియాడుతూ అటువంటి దైవ క్షేత్రాన్ని ఆక్రమించుకోవడం సామాజిక అన్యాయం అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.రియల్ ఎస్టేట్ మాఫియా రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తుల పేదల భూములను చెరబట్టడం పరిపాటిగా మారిందని,చట్టాలను తుంగలో తొక్కి దళితవాడల సెంటిమెంటును కలరాస్తూ,సాగుతున్న ఈ భూ దందాను సమాజం నిరంతరం గమనిస్తూనే ఉంది.ఈ నేపథ్యంలో నాగర్ కర్నూల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాజు మాదిగ మాట్లాడుతూ,

అన్యాయాన్ని ఎదిరించటం నేరం కాదు,అది ప్రజాస్వామ్య హక్కు దళితుల దేవాలయ ఎల్లమ్మ భూమిని కాపాడుకోవడానికి,మా దళిత బిడ్డలు చేస్తున్న పోరాటం అభినందనీయమని, రాజ్యాంగం కల్పించిన హక్కులతో ఈ కబ్జాదారుల వెన్నులో వణుకు పుట్టించాలని, సంవత్సరాల తరబడి చరిత్ర కలిగిన ఈ ఆలయ భూమి చుట్టూ కంచె వేల్సింది కబ్జాదారులు కాదు,మన ఐక్యత,భూమి అమ్మది అధికారం ప్రజలది చెమటను చిందించి ఈ నేలను కాపాడుదాం ఇంతటి చరిత్ర మన దళితులది,అటువంటి ఈ నేలపై అడుగుపెట్టిన అక్రమార్కులకు గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, అక్రమాలను తొలగించే వరకు ఈ ఉద్యమ నిప్పురవ్వ ఆరకూడదని స్థానిక యువతను ఉద్దేశించి యువతలో పోరాటపటిమను రగిల్చాడు.అంత మాత్రమే కాదు కాదు,సామాజిక న్యాయం యొక్క గెలుపు,అక్రమార్కుల ఆటలు సాగనివ్వకుండా ఐక్యమత్యంతో పోరాడి ఎల్లమ్మ భూమిని తిరిగి సాధించుకోవాలని అప్పుడే ఆ తల్లికి నిజమైన నీరాజనం దళితుల సమాజానికి నిజమైన విజయమని అక్రమార్కులపై నిప్పులు చెరిగాడు.ఊరుకొండ మండల స్థానిక ఎస్సై కృష్ణదేవ రాజకీయ నేతలకు తలొగ్గి మా దళితుల యువత పైన అకారణంగా కేసులు కట్టి.భయభ్రాంతులకు గురి చేస్తున్న ఎస్ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.లేని పక్షంలో అక్రమ దారుల వైపే కొనసాగితే రాబోయే రోజుల్లో భూ కబ్జాదారులను ఎలా ఎదుర్కోవాలో మాకు కొత్తేం కాదంటూ నినదించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు అంకురి స్రవంతి,బిఎస్పి నాయకులు అంకురి హుస్సేన్,ముత్తిగారి రవి మహిళలు,జడ్చర్ల బీఎస్పీ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్ అంకురి హరీష్, యువత,వృద్ధులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# లేబర్ కోడ్లు రద్దు చేయాలి

**దేశవ్యాప్త బ్లాక్ డే**
**కార్మిక సంఘాల జేపీసీ**



మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): కేంద్ర కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు బుధవారం తెలంగాణ చౌరస్తాలో నల్ల జెండాలు పట్టుకొని కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని ,పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త నిరసనలో భాగంగా తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలిపారు . ఈ సందర్భంగా సిఐటియు ,ఐ ఎన్ టి యు సి, టి యు సి ఐ, బి ఆర్ టి యు సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, రాష్ట్ర నాయకులు కిళ్ళే గోపాల్ ,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాములు యాదవ్, ఎం రామ్మోహన్, టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవదానం, సాంబశివుడు, బి ఆర్ టి యు ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు బాబుమియా, రాజు తదితరులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్లుగా తెచ్చిందని ఆరోపించారు. ఏప్రిల్ ఒకటి నుండి అమలుపరచాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా బ్లాక్ డేగా కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు.మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకోవడానికి వారి హక్కులను కాలరాయడానికి సంఘం పెట్టుకునే హక్కును, పోరాడే హక్కును, సమ్మె చేసేహక్కునునిర్వీర్యపరుస్తుందన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను తక్షణ ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. విదేశీ బహుళ జాతి కంపెనీలకు స్వదేశీ కార్మికుల శ్రమను కారుచేవుగా అమ్మడానికి లేబర్ కోడ్లు తెచ్చారని, బిజెపి కేంద్ర వ్యవహారశీలిని తీవ్రంగా ఖండిస్తూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గం మరో ఉద్యమానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. సంఘటిత అసంఘటి థ కార్మికుల తో పాటు ప్రభుత్వ రంగంలోని ఉద్యోగులు కార్మికులు కూడా ఈ లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ రాబోయే కాలంలో మహోద్యమము చేపట్టాలని ,ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని, ప్రభుత్వ రంగ సంస్థల దివాలా తీయించే బిజెపి కార్పొరేట్ విధానాలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరిగిన బ్లాక్ డే లో లక్షలాదిమంది కార్మికులు పాల్గొని బిజెపి కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలిపారని నాయకులు తెలిపారు. ఇందులో సిఐటియు నాయకులు కమరాలి, వరద గాలన్న, చంద్రకాంత్, రాజ్ కుమార్ ,రాజు ముక్తార్ఖాన్ ఐఎన్టియుసి నాయకులు వినయ్ కుమార్, ఖాదర్, హాజీ ,చెన్నయ్య ఆంజనేయులు, టి యు సి ఐ నాయకులు గణేష్, బాలు తదితరులు పాల్గొన్నారు .మోడీ డౌన్ డౌన్ ,కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వం నశించాలి, పాత కార్మిక చట్టాలుపునరుద్ధరించాలి ,పాత కార్మిక చట్టాలు రద్దుచేయాలి, అని పెద్ద పెట్టడం నినాదాలు చేశారు



## పబ్బతి హనుమాన్ ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం

ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 1 (మనం బ్యూరో): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలో శ్రీ పబ్బతి హనుమాన్ దేవాలయంలో చైత్ర పౌర్ణమి ఉత్తరా నక్షత్రం సందర్భంగా బుధవారం ప్రదోషకాలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా వేదమూర్తులయిన బ్రాహ్మణులచే నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్ శర్మన్ తెలిపారు. కందాడై శ్రీనివాసాచార్యులు వేద అర్చక బృందం సభ్యులచే కళ్యాణ క్రతవులు, విశ్వక్సేన ఆరాధన, యజ్ఞోపవిత ధారణ, వస్త్ర పంపిణీ, జిలకర బెల్లం, మాంగళ్య పూజ, కళ్యాణ పూజ, తలంబ్రాలు, వడి బియ్యం, కళ్యాణ క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ వేద ఆశీర్వచనం చేశారు. కళ్యాణం అనంతరం స్వామివారి యొక్క తలంబ్రాలు భక్తులకు పంపిణీ చేశారు. భాస్కర్ రెడ్డి స్వీట్ హౌస్ వారిచే అల్పాహారం భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అర్చకులు చక్రవర్తి శ్రీనివాస చార్యులు, కందాడై గోపాలచార్యులు, వంగిపురం శ్రావణ్ కుమార్ శర్మన్, శ్రీరంగ సత్యనారాయణ చార్యులు, సాయి కీర్తన, సత్యలక్ష్మి, సంగీత, పద్మావతి మహిళా భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశనేశ్వర స్వామికి శతకుంభ పూర్ణ తిల తైల అభిషేక పూజలు....

ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 1 (మనం బ్యూరో): బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో వెలిసిన శ్రీ జేష్ఠా మాత సమేత శనీశ్వర స్వామి దేవాలయ 26వ. వార్షిక బ్రహ్మోత్సవాలు 2వ. రోజు శ్రీ శనీశ్వర స్వామి వారికి శత కుంభ పూర్ణ తిలతైల అభిషేక పూజలు వైభవంగా జరిగాయి. శనేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మహాన్యాస పూర్వక అభిషేకాలు వేదమంత్రచరణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుండి వచ్చిన 267 దంపతులతో,267 నువ్వుల నూనెతో కూడిన పూర్ణ కుంభాలతో స్వామివారికి ప్రత్యేకంగా తిలతైల అభిషేక పూజలు నిర్వహించారు. శ్రీశనేశ్వర స్వామివారిని కొల్చిన



భక్తులకు స్వామివారు అనుగ్రహించి ,అష్టమ, అర్ధాష్టమ,ఏలినాటి, జన్మరిత్యా, గోచార రీత్యా ఉన్న శనిగ్రహ దోష పరిహారం విశేషంగా కటాక్షిస్తారని ఆయన అన్నారు. అనంతరం ప్రదోషకాలంలో సమయంలో శ్రీ జేష్టా దేవి సమేత శనీశ్వర స్వామి వారి యొక్క కళ్యాణాన్ని వేద అర్చక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజలలో పాల్గొన్న 1600 భక్తులకు ఆలయ ఆవరణలో అన్న ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాలరావు, ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎన్.ఎస్.ఎస్ వేసవికాల ప్రత్యేక శిబిరం ముగింపు

మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): ఎమ్.వి.ఎస్ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 4, 6 7 ఆధ్వర్యంలో మాదారం గ్రామం, హన్వాడ మండలం ఏడు రోజుల ప్రత్యేక వేసవికాల శిబిరం ముగింపు సమావేశం నిర్వహించిడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్.సురేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లు ఈ ఏడు రోజులు గ్రామంలో చేసిన అవగాహన కార్యక్రమాల గురించి అభినందించారు. అదే విధంగా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అదే విధంగా గ్రామ సర్పంచ్ ఎ.సుదర్శన్ గౌడ్ వారి గ్రామంలో ఎన్.ఎస్.ఎస్ వేసవికాల ప్రత్యేక శిబిరం నిర్వహించినందుకు వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంజుల, ఎల్లయ్య,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్.జె .నరసింహులు, డాక్టర్. జె. బాలరాజు, ఎన్. వీణా, ఎన్. సుబాషిని, బి. స్వరూపా మరియు అధ్యాపకులు,ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గాజులపేటలో కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు

**150గ్రామస్తులకు కంటి వైద్యం**





మహబూబ్ నగర్,01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): ఎంవీస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబ్ నగర్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -3 మరియు ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -5 సంయుక్తంగా 7 రోజుల ప్రత్యేక శిబిరం గాజులపేట గ్రామము మహబూబ్ నగర్ రూరల్ మండలంలో 7 రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజు గ్రామపంచాయతీ, పశువుల దవాఖాన, పల్లె దవాఖాన పరిసర ప్రాంతలలో శుభ్రం చేయడం జరిగింది.ఈ శిబిరంలో భాగంగా గ్రామంలో ఎస్ వి ఎస్ వైద్య బృందం సమన్వయంతో 150 మంది గ్రామస్తులకు కంటి పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మా శేఖర్ , ఉప సర్పంచ్ రాజన్న , గ్రామ పెద్దలు, మరియు యువకులు పాల్గొనడం జరిగింది.సాయంత్రం గ్రామంలోని ప్రజలకు డిజాస్టర్ మేనేజ్మెంట్ గురించి మహబూబ్ నగర్ ఫైర్ స్టేషన్ వారి సమన్వయంతో గ్రామస్తులకు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ శిబిరాన్ని నిర్వహించే ప్రోగ్రాం అధికారులు మహమ్మద్ ఆరీఫ్, డాక్టర్ నాగరాజా చారి, మరియు వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి జయంతి ఉత్సవాలు

**వైభవంగా పడిపూజోత్సవం....**



ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 1 (మనం న్యూస్): శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి జయంతిని బుధవారం ఉదయం పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో భక్తుల భజనల మధ్య ఘనంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుందర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి గవ్వమఠం విజయ శాస్త్రి శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామి పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన అయ్యప్ప స్వామి భక్తులు నిర్వహించిన భజనల కీర్తనల మధ్య అత్యంత వైభవంగా పడిపూజోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా పడిని గురుస్వాములు సుందర్ గురుస్వామి, తీగల శేఖర్ గురుస్వామి, జగన్ గురు స్వామి తదితరులు వెలిగించగా భక్తులు తిలకించారు. అదేవిధంగా ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు అనిల్ గురుస్వామి, మురళి, శేఖర్, ప్రవీణ్, సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రధాన పూజారి గవ్వమఠం విజయ శాస్త్రి ఆశీర్వచనాలు అందజేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ రోగి సహాయకులకు అన్న ప్రసాదం చేయడం జరిగింది.

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి జయంతిని పురస్కరించుకొని బుధవారం మధ్యాహ్నం స్థానిక శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సాధారణ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఆస్పత్రిలోని నిత్య అన్న ప్రసాద కేంద్రంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు పసుపుల సురేందర్ గురుస్వామి తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోగి సహాయకులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్ వార్డులో జరిగిన కార్యక్రమంలో జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, పలువురు డాక్టర్లతో కలిసి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకవైపు భక్తి భావంతో కొనసాగుతూనే మరోవైపు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు తిరుపతయ్య, సుదర్శన చారి, కానాపురం ప్రవీణ్ కుమార్, అనిల్, జగన్, నవత నరేష్, సురేష్, సునీల్, ఉమా శంకర్, ఆలయ ప్రధాన అర్చకులు గవ్వమఠం విజయ్ శాస్త్రి, అన్నప్రసాద వితరణ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు శ్రీ సత్య సాయి సేవా సమితి నేతలు కూడా పాల్గొన్నారు.

# పేదలకు భారీ ఊరట

**సర్కారు సాయం-పేదల కడుపులకు అభయం!!**

**బియ్యం బస్తా బహుమతి..**

**పేదవాడికి పెరిగిన ధీమా..**



ఊరుకొండ ఏప్రిల్ 1(మనం న్యూస్): ఊరుకొండ మండల వ్యాప్తంగా బుధవారం పలు గ్రామాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు నెలల కోట ఉచిత బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేసిన అనంతరం పేదల ముఖాల్లో చిరునవ్వును తీసుకొచ్చిందని మండల వ్యాప్తంగా పేదల ప్రజల్లో నూతన ఉత్తేజం హర్షం వ్యక్తం చేస్తున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల సంక్షేమాన్ని మేలుకోరి విప్లవాత్మకంగా తీసుకువచ్చిన రేషన్ కార్డు లబ్ధిదారులకు (ఏప్రిల్ మే జూన్) నెలలకు ఒకేసారి బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించాయి.ఎండల తీవ్రత దృష్ట్యా పేదల పదేపదే రేషన్ షాపులకు వచ్చి ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ వెసులుబాటును కల్పించడం జరిగిందని స్థానిక మండల ప్రజానీకం చర్చించుకుంటున్నారు.



ప్రభుత్వం తీసుకునే కొన్ని నిర్ణయాలు సామాన్య ప్రజల జీవితాల్లో ఎంతో వెలుగును నింపాయి. ముఖ్యంగా పేదవాడి ఆకలి తీర్చే రేషన్ బియ్యం విషయంలో తాజాగా తెలంగాణ,కేంద్ర ప్రభుత్వాలు లక్షణాధి కుటుంబాలకు ఊరటనిచ్చిందని పలు పార్టీలు ప్రశంసించుకున్న విషయం విధితమే. రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వృద్ధులు మహిళలు ప్రతినెల వరసలో నిలబడి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారని, గోధుమల్లో పేరుకుపోయిన పాత బియ్యం నిల్వలను ఖాళీ చేసి కొత్తగా వస్తున్న బియ్యాన్ని పేద ప్రజలకు ఇచ్చేందుకు ఈ చర్య చేపట్టిందని,ముఖ్యంగా,

'జగబోయినపల్లి' గ్రామంలో ఆహార భద్రత కార్డులు 501 ఉండగా లబ్ధిదారులకు సరిపోయే బియ్యం కోటాను పంపిణీ చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం కూడా ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు కలిపి 18 కిలోల బియ్యం అందిస్తున్నారు.బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం గోదాముల నుండి రేషన్ షాపులకు సరుకును సరఫరా చేసే ప్రక్రియ ఇప్పటికే పూర్తి చేసిందని స్థానిక గ్రామాల డీలర్లు సమాచారం అందించారు.ఈ నిర్ణయం వల్ల నిరుపేద కుటుంబాలకు ఆహార భద్రత పై గట్టి భరోసా లభించిందని ఒకేసారి మూడు నెలలకు సరిపోయే బియ్యాన్ని చేతికందడం వల్ల పేదల ప్రజలకు పండగల మారిందని పలు గ్రామాల ప్రజలు ప్రశంసిస్తున్నారు. పెద్దల దీవెనలు రాష్ట్రానికి జిల్లాకు గ్రామాలకు శ్రీరామరక్ష అన్నట్లుగా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని అందించడం వల్ల వృద్ధుల,కూలీల ముఖాల్లో సంతోషం వెలకట్టలేనిదని ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు పేదరిక నిర్మూలనకు సామాజిక భద్రతకు దోహదపడతాయని ప్రజల అవసరాలను గుర్తించి ఆదుకునే ప్రభుత్వాలే నిజమైన ప్రజా ప్రభుత్వాలు అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ టీసిసి జిల్లా అధ్యక్షులుగా కుంబర్తి రవీందర్ నియామాకం



మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): గత 40 సంవత్సరాలుగా నిరంతరం,నిర్విరామంగా ప్రభుత్వ వైద్య,ఆరోగ్య కుటుంబ శాఖలో కమిటీ హెల్త్ ఆఫీసర్ గా సేవలందించి రిటైర్ అయిన కుంబర్తి రవీందర్ కు మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ టీసిసి జిల్లా అధ్యక్షునిగా మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ . సంజీవ్ ముదిరాజ్ నియమించారు ఆయనను హైదరాబాద్ బషీర్బాగ్ లోని తన నివాసంలో నియామాక పత్రం తో  శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, అభినందించి అందజేశారు.

మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ మండలంలోని రాయపల్లి గ్రామంలో రవీందర్ జన్మించి, పెరిగి,విద్యాభ్యాసం చేసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో  చేరి సేవలందించారు.

గత పది సంవత్సరాలుగా సిటిజన్ కౌన్సిల్లో ఎన్నో పదవులు నిర్వహించి కోఆర్డినేటర్ గా ఎన్నో కార్యక్రమాలు విజయవంతం చేశారు. గత 40 సంవత్సరాలుగా మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, రంగారెడ్డి, హైదరాబాద్ లో క్షయ, ఎయిడ్స్, మాదకద్రవ్యాల వ్యతిరేకం, పొగాకు, సిగరెట్, గుండె వ్యాధులు,కిడ్నీ, రక్తపోటు, చక్కర వ్యాధి, క్యాన్సర్, పోస్టికారం లో అనేక ర్యాలీలు, అవగాహన శిబిరాలు, సదస్సులు నిర్విరామంగా నిర్వహించి గ్రామీణ ప్రజలలో జాగృతి పరిచారు. వైద్య శాఖలో ఉన్నత అధికారులు తో ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. టీసిసిలో శాంతి, మతసామరస్యం మహిళా, యువజన,విద్యార్థి సంక్షేమ అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలోని కందుకూరు మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్గా పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా మహబూబ్నగర్ డిసిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ . సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి యువజన, మహిళ విద్యార్థి సంక్షేమ అభివృద్ధి కొరకు నిరుపేదలకు సేవలు అందించి ప్రజలను జాగృతి పరిచాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కార్యక్రమాలు నిజమైన నిరుపేదలకు అందేటట్లు చూడాలని అన్నారు. ఈ సందర్భంగా టీసిసి మహబూబ్నగర్ జిల్లాల్లో చేపట్టే కార్యక్రమాల్లో తమ వంతు మరియు కాంగ్రెస్ పార్టీ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ మిరుదొడ్డి  రాజ్ నారాయణ, ప్రముఖ సంఘ సేవకులు బ్రహ్మకుమారి సమాజ సమన్వయకర్త శివకుమార్, టీసిసి కోఆర్డినేటర్లు జి. వేణుగోపాల్,  బిచ్చుకారి  సూర్య తదితరులు రవీందర్ కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కర్నే లక్ష్మీనారాయణ నియామకం



ఉప్పునుంతల, ఏప్రిల్ 1 (మనం న్యూస్): మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కర్నే లక్ష్మీనారాయణ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచన మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నుంచి అధికారిక ఆదేశాలు వెలువడ్డాయి.

మండల పరిధిలోని కాంసానిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ గతంలో రెండుసార్లు సర్పంచ్గా పనిచేసి ప్రజలకు చేరువైన నాయకుడిగా పేరు సంపాదించారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో ఆయన చేసిన కృషి స్థానికంగా విశేష గుర్తింపు పొందింది.అంతేకాకుండా, ఈ ప్రాంతంలో ప్రతిష్టాత్మక న్యాయవాదిగా కూడా లక్ష్మీనారాయణకు మంచి పేరుంది. ప్రజల సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో ఆయన చూపుతున్న చొరవ ప్రశంసనీయం. కాంగ్రెస్ పార్టీకి దీర్ఘకాలంగా సేవలందిస్తూ, ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించారు. పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తూ, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్న నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, సేవలను గుర్తించిన ఉన్నత నాయకత్వం ఆయనను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యకర్తలందరిని కలుపుకుని ముందుకు సాగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు.

## అడ్వకేట్లపై దాడులు చేస్తే నాన్-బెయిలబుల్ కేసులు

**మహబూబ్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంత రెడ్డి**




మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షణీయమని మహబూబ్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంత రెడ్డి పేర్కొన్నారు.

**అడ్వకేట్ల రక్షణ:**

అడ్వకేట్లపై ఎవరైనా దాడులకు పాల్పడితే, వారిపై నాన్-బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.న్యాయవాదులపై విచారణకు నిబంధనలు: అడ్వకేట్లపై వచ్చే తప్పుడు ఫిర్యాదుల విషయంలో ఇకపై కఠిన నిబంధనలు అమలులో ఉంటాయి. మేజిస్ట్రేట్ అనుమతి పొందిన తర్వాతే, డీఎస్పీ  లేదా అంతకంటే పైస్థాయి అధికారి  ద్వారా మాత్రమే విచారణ జరిపించాల్సి ఉంటుంది.సత్వర విచారణ: ఏదైనా ఫిర్యాదు అందినప్పుడు 60 రోజుల్లోనే విచారణను పూర్తి చేయాల్సి ఉంటుంది. అలాగే, మేజిస్ట్రేట్ అనుమతితో న్యాయవాదులు గన్ లైసెన్స్ పొందే అవకాశం కూడా కల్పించబడింది.శిక్షలు మరియు జరిమానా: నిబంధనలు ఉల్లంఘించిన వారికి కనిష్టంగా 6 నెలల నుండి గరిష్టంగా 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. దీనితో పాటు రూ. 25 వేల నుండి రూ. 1 లక్ష వరకు జరిమానా విధించవచ్చునని తెలిపారు.

**పాదయాత్ర ఫలితం – ప్రభుత్వానికి కృతజ్ఞతలు:**

అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు రూపకల్పనలో మహబూబ్ నగర్ న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమని అనంత రెడ్డి గుర్తు చేశారు. గతంలో తాము చేపట్టిన 200 కిలోమీటర్ల పాదయాత్ర ఫలితంగానే ఈ రోజు ఈ బిల్లు ఆమోదం పొందడం సంతోషకరమని అన్నారు.న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా న్యాయవాదుల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చట్టాన్ని క్షేత్రస్థాయిలో అత్యంత పటిష్టంగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## వ్యభిచార గృహంపై పోలీస్‌ల దాడి

**– నిందితుల అరెస్ట్, పరారీలో ప్రధాన నిర్వాహకుడు**




మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): మహబూబ్నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు   తెలిపిన ప్రకారం, నమ్మదగ్గ సమాచారం మేరకు టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్  తన సిబ్బందితో కలిసి శ్రీ సాయి బాలాజీ టవర్స్, ఫ్లాట్ నెం. 309 వద్ద వ్యభిచార గృహం నడుస్తున్నట్లు గుర్తించి బుధవారం ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో నిర్వాహకుడు సంతోష్ రెడ్డి పరారీలో ఉండగా, అతనికి సహాయకుడిగా ఉన్న అజయ్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న మరికొంతమంది విటులను గుర్తించి అరెస్టు చేయడం జరిగింది. సంఘటన స్థలంలో ఉన్న మహిళలను రక్షించి, వారికి అవసరమైన సహాయం అందించడంతో పాటు, ఒక మొబైల్ ఫోన్ మరియు ఇతర సంబంధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును క్రైమ్ నం. 87/2026 కింద ఐటిపిఎ చట్టంలోని సెక్షన్లు 3, 4, 5, 7 ప్రకారం నమోదు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా డీఎస్పీ  మాట్లాడుతూ, ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం కఠిన చర్యలు తీసుకుంటారని, ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ రైడ్లో సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు కలీమ్, శ్రీను, శివా రెడ్డి, మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు పద్మ, శిల్ప, శైలజ పాల్గొన్నారు. ఈ ఆపరేషన్ను విజయవంతంగా నిర్వహించిన టూ టౌన్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ  డి.జానకి  అభినందించారు.



# ప్రజా ధనం లూటీ..

**అర్హులైన రైతుల పొట్ట కొడుతున్న అక్రమార్కులు !**

అచ్చంపేట ఏప్రిల్ 1 (మనం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం అంబటిపల్లి గ్రామంలో సన్నవడ్ల బోనస్ పథకంలో జరిగిన భారీ కుంభకోణంపై నేడు జిల్లా కలెక్టర్ కి మరియు జిల్లా స్థాయి అగ్రికల్చర్ చైర్మన్ కి వినతిపత్రం అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద రైతులను ఆదుకోవడానికి క్వింటాల్కు రూ. 500 బోనస్ ప్రకటిస్తే, దానిని అదునుగా చేసుకుని అంబటిపల్లి గ్రామానికి చెందిన మాజీ పిఏసిఎస్ చైర్మన్ కుటుంబం అక్రమాలకు తెరలేపింది అంటూ పంట పండించకుండానే ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు అసలు వరి సాగు చేయకుండానే, రికార్డులను తారుమారు చేసి దాదాపు 1400 క్వింటాళ్లకు పైగా సన్నవడ్లను అమ్మినట్లు చూపించారు. తప్పుడు లెక్కలతో పేద రైతులకు అందాల్సిన సుమారు 8 లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్మును తమ ఖాతాల్లోకి మళ్లించుకున్నారు. భూమి విస్తీర్ణం తక్కువగా ఉన్నా, అసలు జాబితాలో పేర్లు లేకున్నా లక్షలాది రూపాయల బోనస్ పొందడం వెనుక ఉన్న అధికారుల పాత్రపై విచారణ జరగాలి.ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన వారి నుండి ఆ సొమ్మును రికవరీ చేయాలి. అలాగే, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుని, నిజమైన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

## కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట టౌన్ అధ్యక్షుడిగా ఎస్.కె ఖాదర్ నియామకం

అచ్చంపేట ఏప్రిల్ 1 (మనం న్యూస్): నాగర్ కర్నూలు జిల్లా లోని వివిధ మండలాలు మరియు పట్టణ అధ్యక్షుల నియమించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి మహేష్ కుమార్ విడుదల చేసిన నియామకంలో కాంగ్రెస్ పార్టీలో తనదైన గుర్తింపు పొందిన అదేవిధంగా పార్టీ కోసం పనిచేసిన ఎస్.కె ఖాదర్ ను అచ్చంపేట పట్టణ అధ్యక్షునిగా నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ కె ఖాదర్ మాట్లాడుతూ దానిపై నమ్మకం ఉంచే అచ్చంపేట పట్టణ అధ్యక్షులుగా నీ అమ్మకం చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు మరియు అదేవిధంగా నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



# అచ్చంపేట వంద పడకల ఏరియా ఆసుపత్రిలో మురాయిస్తున్న లిఫ్ట్

**- అవస్థలు పడుతున్న వృద్ధప్య రోగులు**

అచ్చంపేట ఏప్రిల్ 1 (మనం న్యూస్): పడకల ఏరియా ఆసుపత్రిలో గత మూడు నెలలకు పైగా లిఫ్ట్ పనిచేయటం లేదు. తద్వారా ఆసుపత్రికి వచ్చే రోగులతో పాటు వృద్ధులు, వైద్య సిబ్బంది సైతం ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. సోమవారం దిశ ఆసుపత్రిని పరిశీలించగా.. ఓ వృద్ధుడు ఆస్పత్రి గ్రౌండ్ ఫ్లోర్ నుండి థర్డ్ ఫ్లోర్ వరకు గోడను పట్టుకొని నడుస్తున్న సందర్భంగా ఎందుకు నడిచి వెళుతున్నారు, లిఫ్ట్ పని చేయడం లేదా అని ఆ వృద్ధుడిని ఆరా తీయగా.. లిఫ్ట్ పనిచేయడం లేదంట సారు, వైద్య సేవల కోసం ఇలా పైకి వెళ్లడం చాలా కష్టంగా ఉందని తెలపడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

**ఆసుపత్రిలో మెరుగుపరచాల్సిన వసతులు ఎన్నో!..**

100 పడకల ఏరియా ఆసుపత్రిలో ప్రధానంగా ప్రసూతి కోసం వచ్చే రోగులకు వారి మెరుగైన సేవలు అందించేందుకు అత్యంత అధునాతన సౌకర్యం ఏర్పాటు, అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు నివారించడానికి ట్రామా కేర్ సెంటర్, ఉష్ణోగ్రత ప్రమాణాలను కంట్రోల్ చేయడానికి, బ్లడ్ బ్యాంక్ నిర్వహణ కోసం ప్రత్యేక సౌకర్యం, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ కోసం కావలసిన పరికరాల పునరుద్ధరణ, లిఫ్టు నిర్వహణ.. వార్షిక పునరుద్ధరణ చర్యలు, పడకలు రోగి మంచాలు ఇతర సౌకర్యాల ఫర్నిచర్ సమకూర్చి ఏర్పాటు చేయడం, ఐసీయూ ద్వారా అత్యవసర సేవలు, క్లిష్టతరమైన వారికి సేవలందించేందుకు ఏర్పాటు చేయడం, సహజమైన పరిపాలన కంప్యూటర్ల సమకూర్చటం తదితర సమస్యలు దీర్ఘకాలికంగా ఉన్నాయి. పై సౌకర్యాలను ఏర్పాటు చేస్తేనే రోగులకు మరింత సేవలు అందే అవకాశం ఉంది.

**నిత్యం సాంకేతిక లోపం ఉన్న లిఫ్ట్...**

అచ్చంపేట ఏరియా వంద పడకల ఆసుపత్రిలో ప్రతినిత్యం లిఫ్ట్ సాంకేతిక లోపంతో అనేకసార్లు మొరాయించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఎలక్ట్రికల్ సాంకేతిక సమస్యలను చూసుకునేందుకు అందుకు సంబంధించిన కాంట్రాక్ట్ దాదాపు ఆరు నెలల క్రితమే రద్దైనట్లు తెలుస్తుంది. అయితే గతంలో రెండు పర్యాయాలు లిఫ్ట్ పనిచేయకపోవడంతో వైద్య అధికారులు సరిచేసే ప్రయత్నం చేసినట్లు సమాచారం.




ఏది ఏమైనాప్పటికీ దాదాపు మూడు నెలలకు పైగా లిఫ్టు పనిచేయడం లేదని రోగులు తెలుపుతున్నారు. ఆసుపత్రిలో లిఫ్టుతోపాటు ఇతర విద్యుత్ సాంకేతిక లోపాలను సరిచేసుకునే కాంట్రాక్టు గత ఆరు నెలల క్రితమే రద్దైనట్లు సమాచారం.

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి సామాన్యులు ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన దిక్కుగా వైద్య సేవలు పొందేందుకు వచ్చినవారికి థర్డ్ ఫ్లోర్ వరకు నడిచి వెళ్లడం చాలా కష్టతరంగా మారింది. అలాగే అత్యవసర పరిస్థితులలో కూడా రోగులను పైకి తీసుకెళ్లడం ఇబ్బందులు తలెత్తడంతో పాటు వృద్ధులు అలాగే వైద్య సిబ్బంది సైతం రోగులకు సేవలు అందించే క్రమంలో అవస్థలు పడుతున్నట్లు తెలుస్తుంది.

**ఆసుపత్రి సిబ్బంది రోగులపట్ల అమర్యాద ప్రవర్తన ?**

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి బీద, బిక్కి, సామాన్య ప్రజలు వైద్య సేవల నిమిత్తం వచ్చిన నేపథ్యంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ స్టాఫ్ నర్స్ తో పాటు సీనియర్ ఉద్యోగులు రోగుల పట్ల మర్యాద ప్రవర్తన, ఎదురుదాడి చేసే విధంగా వారి మాటలు ఉంటున్నాయని రోగులు వాపోతున్నారు. ఆపతి అయ్యాసం ఇతర సమస్యలతో వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మరింత ప్రేమతో పలకరించడం వలన సూటికి 50 శాతం రోగం తొలగిపోతుందని తెలిసినప్పటికీ కొందరు సీనియర్స్ రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి.

**నామ మాత్రమే సహజ కాన్పులు...**

పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో సహజంగా ప్రతినెల దాదాపు 100 సహజ కన్పులు చేయాల్సి ఉంటుంది. కానీ అలాంటి పరిస్థితి ఇప్పటివరకు ఆ స్థాయిలో సహజ కాన్పులు చేసిన సందర్భాలు లేవు. చాలా మటుకు కాస్త ఇబ్బందిగా ఉన్న వారిని జిల్లా కేంద్రానికి రెఫర్ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని వైద్య అధికారులపై ఆరోపణలు ఉన్నాయి. గడిచిన మూడు నెల్లో అనగా గత డిసెంబర్ నెలలో సహజ కాన్పులు 22 సిజరిన్స్ 21, జనవరి నెలలో సహజ కాన్పులు 21 సిజరిన్స్ 27, ఫిబ్రవరి నెలలో సహజ కానుకలు 16 సిజరిన్స్ 29 కాన్పులు చేసినట్లు అధికారులు తెలిపారు. పై లెక్కల ప్రకారం 50% కూడా సహజ కాన్పులు జరగడం లేదనేది తెలిసిపోతుంది.

**ఆసుపత్రి సూపరింటెంటెంట్ శ్రీనివాసరావు వివరణ...**

ఆసుపత్రిలో సాంకేతిక లోపంతోనే లిఫ్టు పనిచేయడం లేదని, గతంలోనే రెండుసార్లు రిపేర్ చేయించామని, అయినప్పటికీ మళ్లీ మొరాయించిందనీ ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తెలిపారు. తద్వారా రోగులతో పాటు సిబ్బంది సైతం ఇబ్బంది పడుతున్నామన్నారు. ఆసుపత్రిలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు కోసం సంబంధిత వైద్య కమిషనర్ దృష్టికి లేక ద్వారా తీసుకెళ్లామని, దాదాపు ఆరు నెలల క్రితమే లిఫ్టుకు సంబంధించిన కాంట్రాక్టు ఇతర సాంకేతిక లోపాలు సరిచేసే టెండర్ రద్దయిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రోగుల పట్ల కొందరు సీనియర్ ఉద్యోగులు అమర్యాద ప్రవర్తన ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలా ప్రవర్తించకుండా అందరికీ తగిన సూచనలు చేస్తామన్నారు. రోగులతో వైద్య సిబ్బంది స్నేహపూర్వంగా ఉండడం వల్ల దాదాపు సగం రోగాన్ని నయం చేసిన వాళ్ళం అవుతామని గుర్తు చేశారు.

# పరాక్వాట్ గడ్డి మందు.. పాడే ఎక్కించే యమదూత

**ఊరుకొండ మండల వ్యవసాయ అధికారిని దీప్తి.**

ఊరుకొండ ఏప్రిల్ 1 (మనం న్యూస్): స్థానిక మండల పరిధిలోని బుధవారం వ్యవసాయ అధికారిని దీప్తి మండలంలోని వివిధ గ్రామాల రైతులకు సమాచారాన్ని చేరవేస్తున్న సందర్భం వ్యవసాయ అనుబంధ రంగాలలో పారాక్వాట్ అనేది వ్యవసాయంలో ముఖ్యంగా విరివిగా ఉపయోగిస్తున్నారు.ఇది అత్యంత విషపూరితమైన శక్తివంతమైన రసాయనం.దీనిని సాధారణంగా 'గడ్డి మందు 'అని పిలుస్తారు. ఇది మొక్కలను వేగంగా చంపేడమే కాకుండా, మనుషులపై, పాశువులపై తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను చూపుతుందని తెలియజేశారు. పారాక్వాట్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన రసాయనాలలో ఒకటని ధ్రువీకరించబడిందని దీని ప్రభావం శరీరంలో వివిధ అవయవాలపై తీవ్రంగా ఉంటుందని, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం,అంతర్గత అవయవాలకు చిరునామాగా పరిగణిస్తారని తెలియజేశారు.పిచికారి చేసేటప్పుడు మందు చర్మంపై పడితే తీవ్రమైన మంటలు పుండ్లు ఏర్పడతాయి కళ్ళల్లో పడితే చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుందని, పారాక్వాటుకు తరచు గురి కావడం వల్ల భవిష్యత్తులో మెదడు సంబంధిత సమస్యలు దీర్ఘకాలిక ఆరోగ్య ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని పరిశోధనలో వెల్లడించాలని తెలియజేశారు. పశువుల మేత మేసేటప్పుడు పారాక్వాట్ పిచికారి చేసిన గడ్డిని తినడం వల్ల నీటిని తాగడం వల్ల తీవ్రంగా నష్టపోతాయని విషపూరితమైన గడ్డిని తినడం పశువులకు నోటిలో పండ్లు కడుపునొప్పి శ్వాసాల ఇబ్బందులు తలెత్తుతుంటాయని, పాలలో గణనీయమైన తగ్గుదల కనిపిస్తుందని దీని తీవ్రతను గుర్తించిన ప్రభుత్వాలు ఈ మందు తయారీ వినియోగంపై పరిమితులు నిషేధించబడ్డాయి. తెలంగాణ వంటి రాష్ట్రాల్లో కూడా దీని వాడకం కఠినమైన నిబంధనలతో కూడుకొని ఉన్నాయని వ్యవసాయ అధికారిని దీప్తి తెలియజేయడం జరిగింది.

# జిల్లా అంతటా కట్టుదిట్టమైన భద్రత

**జిల్లా ఎస్పీ డి. జానకి**




మహబూబ్ నగర్, 01ఏప్రిల్, (మనం ప్రతినిధి ): మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా గురువారం నిర్వహించనున్న హనుమాన్ జయంతి వేడుకలు మరియు శోభాయాత్రల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం సర్వసిద్ధంగా ఉంది. జిల్లా ఎస్పీ డి. జానకి ఆధ్వర్యంలో జిల్లా అంతటా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టబడినాయి.హనుమాన్ జయంతి శోభాయాత్రలు ప్రశాంత వాతావరణంలో జరగేలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని పోలీసులు తెలిపారు. శోభాయాత్రలు పోలీసులు సూచించిన మార్గాల్లోనే నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పూర్తి సహకారంఅందించాలనికోరారు.శోభాయాత్రల్లో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రజలు ఇబ్బందిపడే విధంగా పెద్ద శబ్దాలతో కూడిన డీజేలను ఏర్పాటు చేయకూడదని, అలాగే ఇతర మతస్తుల మనోభావాలను దెబ్బతినే విధంగా వివాదాస్పద పాటలు, నినాదాలు, ప్రసంగాలు చేయరాదని హెచ్చరించారు. ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సహనంతో ప్రవర్తించాలని సూచించారు.శోభాయాత్రలు సజావుగా సాగేందుకు పోలీసులు అన్ని విధాల సహకరిస్తారని, ప్రజలు కూడా పోలీసులకు మద్దతుగా నిలవాలని కోరారు. యాత్రల సమయంలో సామాన్య ప్రజలకు, ముఖ్యంగా అంబులెన్స్ వంటి అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

సామాజిక మాధ్యమాలలో వచ్చే రూమర్లు, అనవసర పోస్టులను నమ్మరాదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా రూమర్లు ప్రచారం చేస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.హనుమాన్ జయంతి వేడుకలు జిల్లాలో మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని, ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని సూచించారు.




## నాలుగు కార్మిక చట్టాలు వెంటనే రద్దు చేయాలి

**– కార్మికులపై కేంద్ర ప్రభుత్వం వైఖరిని నిర్వహిస్తూ ధర్నా**

ఏప్రిల్ ఒకటి తారీకు బ్లాక్ డేగా ప్రకటించిన ఐ ఎన్ టీ యు సి తాలూకా కమిటీ ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి గెలుపు మేరకు అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేయడం జరిగినది.ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షాన నిలబడి కార్మికులకు అండగా నిలబడి 29 చట్టాలను ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు ఏ విధంగా కార్మికులకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ ఇవ్వాళ బీజేపీ పార్టీ వచ్చిన తర్వాత 29 చట్టాలను తీసేసి నాలుగు చట్టాలను ఏర్పాటు చేశారు నాలుగు చట్టాల కార్మికులకు ఉరివేయడం తప్ప మరి ఏమి లేదు అన్నాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది గంటలే పని చేయాలి అని ఏర్పాటు చేస్తే ఈనాడు నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలి చేస్తే చేయండి లేకపోతే చెయ్యని వాళ్ళని తీసేయండి అని కఠినమైన నిర్ణయాలతో నాలుగు చట్టాలు నల్ల చట్టాలు తీసుకొచ్చి ఏప్రిల్ ఒకటి నుండి అంటే ఏప్రిల్ ఒకటి నుండి అమలుపరుస్తున్నారు కేంద్ర మోడీకి హటావో దేశం బచావో అన్న నినాదంతో ఐఎన్టియుసి అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో బ్లాక్ డే ప్రకటించిన ఐ ఎన్ టి సి ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మాజీ ఎంపీపీ మరియు జిల్లా నాయకులురామనాథం సీనియర్ కాంగ్రెస్ నాయకులు మస్తాన్ లాయర్ గారు జర్నలిస్టు రాములు ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు పి మహేష్ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మహాదేవపూర్ రాంప్రసాద్ఐ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంపంగి రమేష్ నర్సరావుపల్లి సర్పంచ్ కృష్ణా నాయక్ ఎన్ టి సి బల్మూరు మండల అధ్యక్షులు చందు నాయక్ అచ్చంపేట మండల ఉపాధ్యక్షులు ఐఎన్టీయూసీ మూలానఎస్సీ సెల్ అధ్యక్షులు రాజగోపాల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు 20వ వార్డు లక్ష్మణ్ దుర్గాప్రసాద్ మల్లేష్ ఐఎన్టియుసి బల్మూరు మండల్ ఉపాధ్యక్షుడు స్వామి గౌడ్ 12వ వార్డు నాయకులు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారాన్ని అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పైన దాడులు చేస్తే ఊరుకునేది లేదు

**– నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అచ్చంపేట పార్టీ సమన్వయకర్త మర్రి జనార్దన్ రెడ్డి**
**– బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

అచ్చంపేట ఏప్రిల్ 01(మనం న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల దాడికి గురైన బల్మూర్ మండలం జినుకుంట గ్రామ సర్పంచ్ శ్రీమతి రంగినేని పుష్పలత ప్రేమ్ కుమార్, అచ్చంపేట మండలం అంకిరోనిపల్లి సర్పంచ్ శ్రీమతి కొర్ర కమల సతీష్ కుటుంబాలను వారి స్వగ్రామాలకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త మర్రి జనార్దన్ రెడ్డి , సీనియర్ నాయకులు పోకల మనోహర్ , అచ్చంపేట బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శ్రీకాంత్ భీమా, స్థానిక పార్టీ నాయకులతో కలిసి పరమార్శించి మనోధైర్యాన్ని కల్పించి, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. మాట్లాడితే కేసులు, ప్రశ్నిస్తే దాడులు కాంగ్రెస్ ప్రభుత్వంలో సాగుతున్నాయని, ప్రజలన్నీ గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ దాడులను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, పాలన చేతకాక దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారుల మృతి.. తల్లిదండ్రులకు గుండె కోత

**–బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

వనపర్తి ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) వనపర్తి జిల్లా కేంద్రంలోని 25 వ వార్డులో నివసించే జర్నలిస్ట్ సిరాజుద్దీన్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి బుధవారం పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యం బారిన పడి ఏకకాలంలో ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో వారికి గుండె కోత మిగిలిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో గుండెను రాయిగా చేసుకుని మనోధైర్యంతో విషాదాన్ని మరచిపోవాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ రవి యాదవ్, మైనారిటీ నాయకుడు రహీం, లక్కాకుల సతీష్, జంపన్న యాదవ్, రఫీక్, ఇర్ఫాన్, వసీం, బషీర్, జహంగీర్, అస్లాం, జమీల్, తిరుపతి యాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సేవలు కొనసాగించాలి

అచ్చంపేట ఏప్రిల్ 01(మనం న్యూస్): నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలం కొండనాగుల ప్రభుత్వ శ్రీ ఉమామహేశ్వరి డిగ్రీ కళాశాలలో బుధవారం రోజున గవర్నమెంట్ డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సేవలను కొనసాగించాలని ప్రిన్సిపాల్ రవి కి వినతిపత్రం సమర్పణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు డా. కొర్ర ఈశ్వర్ లాల్ మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షల సమయం ఉన్న , గెస్ట్ లెక్చరర్ల సేవలను కాన్వసింగ్ , కళాశాలలో అకాడమిక్ వర్క్ లో భాగస్వామ్యం అయినా కానీ యూనివర్సిటీ అల్మానాక్ లాస్ట్ ఇన్స్ట్రక్షన్ డే ఆధారంగా డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సేవలను కొనసాగించకుండా బోధిస్తేనే వేతనం అనే విధానానికి అనుగుణంగా ప్రతి సంవత్సరం అకాడమిక్ ఇయర్ లాస్ట్ వరకు మా సేవలను కొనసాగించకుండా. బోధించే కూలి పని అయిపోయింది ఇక మీతో మాకు సంబంధం లేదు.



వచ్చే సంవత్సరం మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి తీసుకునే వరకు వేచి ఉండండి అనే ధోరణి. సంవత్సరంలో ఏడు నెలలు పని చేయించుకుని పాఠం బోధించే అవకాశం లేదని ఒకే కారణంతో ఇలా ప్రతి సంవత్సరం అర్థాంతరంగా సేవలను నిలిపివేస్తే మేము వేరే పని చేసుకోలేక ఈ మూడు నెలలు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ పోషణ భారం అవుతుందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాము. కావున ఇలాంటి అసంబద్ధ, రాజ్యాంగ మరియు నైతిక విలువలకు విరుద్ధమైన ఈ విధానాన్ని రద్దుచేసి ఆదర్శమైన విద్య బోధనవృత్తిని అంకితభావంతో సేవ చేస్తున్న డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సేవలను రెన్యువల్ తో కొనసాగించి , 12 నెలలకు కన్సాలిడేటెడ్ పే వేతనం ఇవ్వాలని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలరాజు కళాశాల అధ్యక్షులు డా . శివ కుమార్,ప్రధాన కార్యదర్శి : ముంతాజ్ బేగం ట్రెజరర్ కె . వెంకట్ స్వామి ఉపాధ్యక్షులు శంకర్ పాల్గొనడం జరిగింది.